

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

గురువారం 26, సెప్టెంబర్ 2024 పేజీలు : 6

# భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- నీటి ప్రవాహక దారులను ఆక్రమిస్తే విపత్తులు తప్పవు..
- డ్రెయిన్ నిర్మాణం సమయంలో సరైన లెవెల్స్ మెయింటైన్ చేయాలి..
- రోడ్ల విస్తరణ వల్ల మన భూములు మంచి ధర పలుకుతాయి..
- 16వ డివిజన్ లో 50 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల...

వివరాలు 2 లో...

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** మనం చేపట్టే ప్రతి అభివృద్ధి పని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పర్యటించి 16వ డివిజన్, శ్రీరాంనగర్, రోడ్ నెం. 13లో రూ. 50 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిని అధికారులు, ప్రజా ప్రతినిధులు మనసు పెట్టి పూర్తి చేయాలని తెలిపారు. డ్రెయిన్ నిర్మించడం వల్ల భవిష్యత్తులో ఈ డివిజన్ లో నీరు నిల్వ ఉండే పరిస్థితి రావద్దని, నాణ్యతతో కూడిన పనులు చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రెయిన్స్ నిర్మాణ సమయంలో సరైన లెవెల్స్ పకడ్బందీగా మెయింటైన్ చేయాలని, ప్రతి చుక్కనీరు ఎక్కడికి వెళ్లాలో అక్కడికే వెళ్ళేలా చూడాలని అన్నారు. కార్పొరేటర్లు దగ్గర ఉండి పని చేయించాలని, నాణ్యతను పరిశీలించాలని మంత్రి తెలిపారు. రోడ్డు నిర్మాణం, విస్తరణల వల్ల ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, మన భూములకు మంచి ధరలు వస్తాయని అన్నారు.

## ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం అందించేలా

# ప్రత్యేక కోర్సు



- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- ఆంగ్ల భాష కోర్సు అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం అందించేలా ప్రత్యేక కోర్సు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 6వ, 7వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల భాష కోర్సు అమలుపై కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆంగ్ల భాష పరిజ్ఞానం పెంపొందించేందుకు అమలు చేస్తున్న ఆంగ్ల భాష కోర్సులో గమనించిన అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఆంగ్ల భాష పరిజ్ఞానం, ఆంగ్ల భాషలో మాట్లాడటం రావాలనే సంకల్పంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల భాష కోర్సు అమలు చేస్తున్నామని, ముందస్తుగా 16 ఉన్నత పాఠశాలలను మిగతా 2 లో..

● ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్)

## వరద బాధితుల సర్టిఫికెట్ల జారీకి

# కట్టుదిట్టమైన చర్యలు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- సర్టిఫికెట్ జారీ కోసం ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు..
- 237 పాఠశాలల్లో బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు..
- ముంపు బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్ల జారీ, పాఠశాల విద్యలో తీసుకుంటున్న చర్యలపై అదనపు కలెక్టర్ మీడియా సమావేశం...

వరద బాధితులు కోల్పోయిన వివిధ రకాల సర్టిఫికెట్ల జారీకి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం ముంపు బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్ల జారీ, పాఠశాల విద్యలో తీసుకుంటున్న చర్యలపై కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వరదల కారణంగా దెబ్బతిన ఇండ్లలో వరద బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్ల జారీకి ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వరదల కారణంగా కోల్పోయిన సర్టిఫికెట్ల జారీ కోసం జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లోని ఇండ్ల వద్ద నిర్వహించిన సర్వే ఆధారంగా ఇప్పటి వరకు దాదాపు పదవ తరగతి సర్టిఫికెట్ల కోసం 680, ఇంటర్ 454, డిగ్రీ/బీటెక్ సంబంధించి మిగతా 2 లో..

● ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్)

## ఇవిఎం గోడౌన్ వద్ద

# పటిష్ట నిఘా ఉండాలి..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్..

2లో

**ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్):** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరా లను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు.



## పట్టణాల పారిశుద్ధ్యంలో

# స్పష్టమైన మార్పు దిశగా చర్యలు



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- డంప్ షెడ్ లకు వెంటనే సిసి రోడ్లు వేయించాలి..
- తడి, పొడి చెత్త సెగ్రిగేట్ చేసేందుకు సంపూర్ణ ప్రణాళిక రూపొందించాలి..
- పారిశుద్ధ్య సిబ్బందిని క్షేత్రస్థాయిలో సంపూర్ణంగా వినియోగించాలి..
- మున్సిపాలిటీల అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..

2లో..

# భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పట్టణం పరిశుభ్రంగా ఉండాలని, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కావాలని, నాలాలను, రోడ్లను ఆక్రమించడం వల్ల చాలా నష్టాలు కలుగుతాయని మంత్రి పేర్కొన్నారు.

పట్టణంలో గ్రీనరీ పెంచేందుకు విద్యుత్ తీగలకు దూరంగా మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. ప్రజలకు శ్వాస సంబంధిత వ్యాధులు వచ్చే మొక్కలు నాట వద్దని, మంచి మొక్కలు నాటాలని మంత్రి తెలిపారు.

వానలు లేని కాలంలో ప్రతి భూమి సాధారణంగా కనిపిస్తుందని, నీటి ప్రవాహక దారులను ఆక్రమించడం వల్ల వరదలు వంటి విపత్కర పరిస్థితుల్లో చాలా ఇబ్బందులకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు. అభివృద్ధి పనుల్లో పేదలకు ఎక్కడ అన్యాయం కాకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

వెలుగుమట్ల పార్క్ అభివృద్ధి చేస్తామని, ఏవైనా ఆక్రమణలు తొలగించాల్సిన పరిస్థితులలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలం మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. విద్యాపరంగా, వైద్య పరంగా అభివృద్ధి పరంగా ఖమ్మం పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా అన్ని చర్యలు తీసుకుంటామని, దీనికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మంత్రి కోరారు.



ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సిహెచ్. స్వామి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్ల జారీకి కట్టుదిట్టమైన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

94, పీజి 47, పాస్ పోర్ట్ కొరకు 29 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అదే విధంగా రెవెన్యూ కి సంబంధించి ఆదాయ సర్టిఫికెట్లు 269, కుల ధ్రువీకరణ పత్రాలు 376, నివాస ధ్రువీకరణ పత్రాలు 189, ఓబిసి సర్టిఫికెట్లు 77, పాస్ పుస్తకాలు 88, ఆధార్ కార్డు 388, రేషన్ కార్డు 182 కోల్పోయినట్లు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

విద్యా సర్టిఫికెట్లకు సంబంధించి విద్యార్థి పేరు, చిరునామా, పాసైన సంవత్సర వివరాలు విద్యా శాఖకు జిల్లా యంత్రాంగం ద్వారా ప్రతిపాదనలు పంపి సర్టిఫికెట్ల జారీ చేయిస్తామని అన్నారు. పాస్ పోర్ట్ అధికారులతో కూడా మాట్లాడి వాటిని జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రెవెన్యూ సంబంధిత సర్టిఫికెట్ల జారీ కోసం ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

రాబోయే రెండు, మూడు వారాలలో పూర్తి స్థాయిలో ప్రజలందరికీ వారికి సంబంధించిన సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ పూర్తి చేసే దిశగా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని 237 ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ లో శిక్షణ అందించేందుకు వారానికి 3 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, దీనికోసం 120 మంది మాస్టర్లను తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి బుధవారం జిల్లా అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటించి మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేసి, విద్యార్థులకు మెరుగైన భోజనం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు అందిస్తున్నారని అదనపు కలెక్టర్ అన్నారు.

ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్ పకడ్బందీగా జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యార్థుల హాజరు, పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహణను కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు.

జిల్లాలోని 50 పాఠశాలల్లో ముందస్తుగా ఇంగ్లీష్ ల్యాబ్ లను ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో దశల వారీగా జిల్లా వ్యాప్తంగా ఈ ల్యాబ్ లను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

అనంతరం పాత్రికేయులు అడిగిన వివిధ సందేహాలకు,



ప్రశ్నలకు అదనపు కలెక్టర్ సమాధానాలు చెప్పారు.

ఈ మీడియా సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం అందించేలా ప్రత్యేక కోర్సు

(మొదటి పేజీ తరువాయి)

ఎంపిక చేసుకుని, అందులో ఉన్న ఇంట్రాక్టివ్ ప్యానల్స్ ద్వారా ఆడియో, వీడియో వినియోగిస్తూ పిల్లల్లో ఆంగ్ల భాష పరిజ్ఞానం పెరిగేలా ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు.

ప్రతి రోజూ 6వ, 7వ తరగతి విద్యార్థులకు 30 నిమిషాల పాటు ఇంటరాక్టివ్ ప్యానల్స్ ద్వారా ఆంగ్ల భాష కోర్సు బోధన చేస్తున్నామని అన్నారు. పిల్లల పరిజ్ఞానం ప్రకారం బిగినర్, ఇంటర్మీడియట్, ప్రొఫీషియంట్ మూడు క్యాటగిరీలుగా విభజించామని అన్నారు. ప్రతి విద్యార్థి ఆంగ్లం చదవడం, రాయడం, మాట్లాడటం



రావాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఏఎంఓ రవి, ప్రాజెక్ట్ అధికారి రామకృష్ణ, ఆంగ్ల ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న జాబ్ మేళా..

**- జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి**

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 25 (అక్షరంన్యూస్):** ఖమ్మం, కొత్తగూడెం, నేలకొండపల్లి, హైదరాబాద్ లలో ఉన్న వివిధ కంపెనీలలో ఉన్న 850 ఖాళీ ఉద్యోగాల భర్తీకి గాను ఈ నెల 28న ఉదయం 10.00 గంటల నుండి స్థానిక ఎస్.ఆర్. అండ్ బి.జీ.ఎన్.ఆర్. డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ, అపోలో హెల్త్ కేర్, మెడ్ ప్లస్ ఫార్మసీ, హెటరో ల్యాబ్స్ లిమిటెడ్, మధుకాన్ షుగర్ అండ్ పవర్ లిమిటెడ్, సత్య మైక్రో క్యాపిటల్ లిమిటెడ్, ముత్తూట్ మనీ ప్రైవేట్ లిమిటెడ్, భారత్ పే, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, టోపికో ఇన్సూరెన్స్ బ్రోకింగ్ (భారత్ హ్యుందాయ్), ఫ్యూచర్ ఐటి సొల్యూషన్స్, స్నీడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ నిప్పో లైఫ్ ఇన్సూరెన్స్ ఫర్ ఉమెన్స్, ఫ్లిప్ కార్ట్, వికేర్, టీం లీజ్ సర్వీసెస్ లిమిటెడ్ కంపెనీలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందని, జిల్లాలోని 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9063858341 నందు సంప్రదించాలని ఉపాధికల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి..

(మొదటి పేజీ తరువాయి)

భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

## ... స్పష్టమైన మార్పు దిశగా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్): పట్టణాల పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మున్సిపాలిటీల అభివృద్ధి, పరిపాలనలో ప్రాధాన్యతలను ముందుగా గుర్తించాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణపై ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పారిశుద్ధ్య అంశంలో గ్రిప్ కొంత కోల్పోతున్నామని, పట్టణాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవని కలెక్టర్ పేర్కొన్నారు. పట్టణాల ఎంట్రీ, ఎగ్జిట్ వద్ద చెత్త ఉంటే మనం ఎంత ప్రయత్నం చేసినా పట్టణ పారిశుద్ధ్యానికి మంచి పేరు రాదని కలెక్టర్ తెలిపారు. డంప్ షెడ్ పై అధికారులు శ్రద్ధ వహించాలని, భూమి అందుబాటులో ఉంటే వెంటనే డంప్ షెడ్ కు సిసి రోడ్డు వేయాలని, భూమి లేని పక్షంలో భూ సేకరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మున్సిపాలిటీ నుంచి రోజుకు ఎంత చెత్త వస్తుందో అంచనాలు రూపొందించాలని, దీనికి అనుగుణంగా డంప్ షెడ్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. డంప్ షెడ్ వద్ద సెగ్రిగేషన్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఇంటి నుంచి డంప్ యార్డ్ వరకు తడి, పొడి చెత్త సెగ్రిగేట్ చేసేందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు నిరంతరం అవగాహన కల్పన, క్షేత్ర స్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించిన తర్వాత క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు మొదలగు వివిధ వర్గాలకు చెందిన ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. పట్టణాల్లో చెత్త అధికంగా ఉండే స్పాట్స్ లలో 15 స్పాట్స్ ను గుర్తించి వాటిని ముందుగా శుభ్రం చేయాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలలో మనం చేస్తున్న పనిని ప్రజలకు తెలిసేలా చూడాలని, శుభ్రం చేసిన ప్రాంతాల ఫోటోలు శుభ్రం చేయడానికి ముందు, తర్వాత తీసి వాటిని ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణాల్లో ఉన్న వ్యాపార, వాణిజ్య సంస్థల చెత్త తొలగింపుకు వారితో సమన్వయం చేసుకుంటూ ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని అన్నారు. పట్టణాల్లోని పారిశుద్ధ్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో వంద శాతం రెగ్యులర్ గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అటెండెన్స్ పక్కాగా పర్యవేక్షించాలని, ప్రతి ఒక్కరికి నిర్దిష్ట బాధ్యతలు అప్పగించాలని అన్నారు. జిల్లాలో ఉన్న 3 మున్సిపాలిటీలు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పన్ను వసూలు పై శ్రద్ధ వహించి పూర్తి స్థాయిలో చేయాలని, అదే విధంగా స్థానిక పరిస్థితుల ఆధారంగా వాణిజ్య వ్యాపార సంస్థల ప్రాపర్టీ టాక్స్ రివాల్యుయేషన్ చేయాలనీ కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు టి.యూ.ఎఫ్.ఐ.డి.సి, డి.ఎం.ఎఫ్.టి, పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి నిధులు, ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని అదనపు కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు రవి బాబు, అహ్మద్ షఫీఉల్లా, వేణు, మెప్మా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల మొక్కలు నాటిన మాజీ సర్పంచ్



**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్) :** ఓదెల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తండ్రి ఆకుల సాంబయ్య జ్ఞాపకార్థం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తో కలిసి పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆకుల మహేందర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఇంటి ఆవరణంలో పండ్ల మొక్కలు నాటుకోవాలని అదేవిధంగా స్కూల్ ఆవరణంలో నాటిన పండ్ల మొక్కలను రక్షించుకోవాలని అన్నారు కార్యక్రమంలో మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయురాలు పద్మ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు. తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నూతన మండల విద్య అధికారికి సన్మానం



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్ ):** ఓదెల మండల విద్య వనరుల కేంద్రంలో బుధవారం రోజున నూతనంగా మండల విద్యాధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎర్ర రమేష్ ని పి ఆర్ టి యు టీఎస్ ఓదెల మండల శాఖ పక్షాన ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా నూతన విద్యా వనరుల అధికారి ఎర్ర రమేష్ మాట్లాడుతూ, విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ . వెంకట్ రెడ్డి,ఎండీ. రజాక్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గైని రమేష్, ఉపాధ్యక్షులు భద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసుదాసు, ఏ బూసి శ్రీనివాస్ ఉపాధ్యాయులు మరియు ఎమ్మార్సీ సిబ్బంది యం ఐ ఎస్ కోఆర్డినేటర్ వెంకటేష్, కంప్యూటర్ ఆపరేటర్ కుమార స్వామి , మెసెంజర్ రామకృష్ణ పాల్గొన్నారు.

## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ ఎన్నిక

**- అధ్యక్షుడిగా ఎన్నికైన మాడుగుల అశోక్**



**హనుమకొండ/ భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 22 సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా మాడుగుల అశోక్ ఎన్నికైనట్లు గౌరవ అధ్యక్షులు మాడుగుల ఈశ్వరయ్య, ఎల్తూరి ప్రభాకర్, మాడుగుల రమేష్ తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా మాడుగుల నరేందర్, కోశాధికారులుగా బొల్లంపల్లి రాజమౌళి, బోయిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గొర్రె సదానందం, వేముగంటి రాజేష్, గునుకుంట్ల మహిపాల్, దాట్ల రాజు, కార్యదర్శులుగా కండె చిరంజీవి, కొదురుపాక శ్రీనివాస్ లు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను జరుపుకునేందుకు కమిటీ తరపున జాగ్రత్తలు తీసుకుంటామని స్పష్టం చేశారు. 22 సంవత్సరాలుగా దిగ్విజయంగా కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలకు దాతలు సహకరించాలని కోరారు. ఇందులో మాడుగుల సంతోష్ కుమార్, ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాడుగుల తిరుపతి, మాడుగుల అజిత్, గునుకుంట్ల లింగయ్య పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు సహకరించాలి





**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- భూ సేకరణలో నష్టపోతున్న బాధితులకు ప్రభుత్వం చే మెరుగైన నష్టపరిహారం..**
**- నేషనల్ హైవే భూసేకరణ బాధితులతో సంధి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 25 (అక్షరంన్యూస్):** అభివృద్ధి పనులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నేషనల్ హైవే ప్రాజెక్ట్ భూ సేకరణ బాధితులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. చింతకాని మండలం కోదుమూరు, బస్వాపురం, కొనిజర్ల మండలం మునగాల, గోపతి, వైరా మండలం సిరిపురం, సోమవరం, పెనుబల్లి మండలం చింతగూడెం గ్రామాల్లో సేకరణ చేసే భూ యజమానులతో కలెక్టర్ నష్టపరిహారం పై చర్చించారు. భూ సేకరణ కు అవార్డ్ పాస్ చేసినట్లు, ప్రభుత్వ పరిధిలో ఉన్న మెరుగైన పరిహారం అందజేయుటకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. హైవే తో మిగులు భూములకు డిమాండ్ పెరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల పుస్తకాన్ని ఆవిష్కరించిన తాసిల్దార్



**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్):** ఓదెల మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పి యాకన్న చేతులమీదుగా ఉద్యమకారుల పుస్తకాన్ని ఆవిష్కరించారు అనంతరం ఉద్యమకారులతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించి ఈనెల 27న హైదరాబాద్ హరిహర కళాభవన్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఘన సన్మాన కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ రాక తొలి , మలిదశ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు అందరికీ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలాన్ని అందరికీ వర్తింపచేయాలని కేవలం ఎఫ్ఐఆర్ ఉన్న వాళ్ళకి కాకుండా ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపి నష్టపోయిన ఉద్యమకారులను కూడా గుర్తించి అందరికీ న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం వస్తేనే మన నీళ్లు , నిధులు , నియామకాలు మనకు వస్తాయని తమ జీవితాలను త్యాగం చేసి ఉద్యమంలో 13 ఏళ్లు అన్ని పక్కన పెట్టి కేవలం తెలంగాణ రాష్ట్రం కోసమే పని చేశామని అన్ని రకాలుగా నష్టపోయి జీవితాలే భారంగా ఉద్యమకారులు అందరు బతుకుతున్నారని వారి బ్రతుకులు చూసిన ఎసిసి అగ్ర నాయకురాలు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ మేనిఫెస్టోలో ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి భూమి , పెన్షన్ ఇస్తామని చెప్పడం హర్షణీయమని చెప్పారు ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఒక కమిటీ వేసి ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఉద్యమకారుల పూర్తి సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని అసెంబ్లీ ఎన్నికల సమయంలో వేల మంది ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీని అధికారంలో తీసుకురావడానికి కృషి చేశారని గుర్తు చేశారు

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ,సీఎం రేవంత్ రెడ్డి మీదనే ఉద్యమకారులు అందరూ ఆశలు పెట్టుకున్నారని వెంటనే ప్రభుత్వం ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈనెల 27న శుక్రవారం రోజున జరిగే ఉద్యమకారుల ఘన సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కందుల సదాశివు. తీర్థల కుమారస్వామి , నల్ల లక్ష్మ రెడ్డి, పల్కల కరుణాకర్ రెడ్డి ,పల్కల దయాకర్ రెడ్డి , ఉపల సదయ్య , తోట రాజకోమరయ్య , కర్ర శివారెడ్డి ,జక్కుల మల్లయ్య , గట్టు సమయ్య , వంగ రాయమల్లు, బూరుపెల్ల పుల్లారెడ్డి ,గుగ్గులోతు పర్మనాయక్ ,రచర్ల కుమార్ , అమ్ముల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మెగా మెంబర్ షిప్‌డ్రైవ్





**జ్యోతి నగర్ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస:**శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 108 వ జయంతి సందర్భంగా రామగుండం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మెగా మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. రామగుండం నియోజకవర్గం లింగాపూర్ గ్రామంలోని లిబూత్ నంబర్ 35,36 లో 300 వందల మందినీ బిజెపి సభ్యులుగా చేర్చుకున్నారు. వారికి బిజెపి సభ్యత్వం ఇచ్చారు. శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని బిజెపి మెగా మెంబర్ షిప్ ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వం నమోదును చేయించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సిద్ధాంతాలు, ఆలోచనలను అంకితభావంతో ఆచరించడమే ఆ మహానుభావుడికి మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈరోజు దేశవ్యాప్తంగా బిజెపి మెగా మెంబర్ షిప్ డ్రైవ్ ద్వారా ప్రతి బూత్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నారని దీనికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. అనంతరం సంధ్యారాణి దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో కందుల సంతోష్,పులి నరేష్,బందారపు సతీష్,సంగ రాజయ్య,ఇరికిల్ల తిరుపతి,చాంద్ పాష,వడ్ల కొండ రామస్వామి,వడ్లకొండ గట్టయ్య,పులి రమేష్,అర్శనపెల్లి రాజలింగు,సత్తయ్య తదితరులు పాల్గోన్నారు.

# మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలి





**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, సౌకర్యాల ప్రతిపాదనలు సమర్పించాలి..**
**- జిల్లా ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 25 (అక్షరంన్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, ఏఎంసి, జనరల్ వార్డులు, వెయిటింగ్ హాల్, ఐసియూ, ఫార్మసి, మెడికల్ రూమ్ లు, ఓపి, ఫిజియోథెరపి రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో కలెక్టర్ మాట్లాడి, అందుతున్న సేవలు, ఆస్పత్రిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాల, సౌకర్యాల గురించి ప్రతిపాదనలు త్వరగా అందించాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు అందించే పౌష్టికాహారం, భోజనం రుచికరంగా, పౌష్టికాహారంతో కూడుకున్నదై ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో మందుల రికార్డులు, ఇతర రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రిలోని ఆర్.ఓ.బి. ప్లాంట్ నిర్వహణ వివరాలు తెలుసుకున్న కలెక్టర్ అవసరాల మేరకు నూతన ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. టూ వీలర్ పార్కింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగికి వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్డిఎస్ కమిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.

కలెక్టర్ తనిఖీ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, సీఎస్ఆర్ఎంఓ డా. కళావతి బాయి, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ప్రజలకు నీటికి ఇబ్బంది కలగకుండా చూడాలి




**- ప్రత్యేక అధికారిని లత**

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ - 25(అక్షరం న్యూస్ ):** గ్రామీణ ప్రాంతాల్లో నివాసించే ప్రజలకు ఎలాంటి నీటి సమస్య రాకుండా చూడాలని జిల్లా హార్టి కల్చర్ అధికారిని, ముస్తాబాద్ మండల ప్రత్యేక అధికారిని లత సూచించారు. ముస్తాబాద్ మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయం లో ముస్తాబాద్, గంబీ రావు పేట్ మండలాల . గ్రామ మంచినీటి సహాయ కుల శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు గ్రామంలో మంచినీటి పైపులైన్ల నిర్వ హణ,వాటర్ నీటి నాణ్యత పరీక్షలు,క్లోరినేషన్ ప్రక్రియపై నాలుగు రోజులు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ సహాయకులకు శిక్షణ నిచ్చి గ్రామంలో ఏమైనా చిన్న చిన్న రిపేర్లు ఏవైనా వస్తే వాటిని గ్రామ సహాయకులు రిపేర్ చేసుకోవాలన్నారు. గ్రామాల్లో స్వచ్ఛ మైన నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని,అలాగే గ్రామ ప్రజలకు సరఫరా చేసే మంచినీరు కలుషితం కాకుండా ప్రజలకు అందించాలన్నారు. గ్రామాల్లో 100% మిషన్ భగీరథ నీరు అందించాలననే లక్ష్యంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు,ప్రతి గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టిందని స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు సురక్షితమైన స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం కోసం ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు సురక్షితమైన,స్వచ్ఛమైన నీరు అందేలా కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న మంచినీటి ట్యాంకులను క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకట్టకుండా,సమన్వయంగా చేపట్టాలన్నారు.గ్రామాల్లో ఎక్కడ మురుగునీటి నిల్వలు ఉండకూడదని, ఎప్పటికప్పుడు తొలగించే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నిర్లక్ష్యం వహిస్తే తద్వారా దోమలు వృద్ధి చెంది వివిధ రకాల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు.పారిశుధ్యం మెరుగుదలకు అనునిత్యం ప్రజలకు అదికారులు అవగాహన కల్పిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే పరిశుభ్రమైన త్రాగునీరు అందించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని గ్రామ సిబ్బందికి వారు ఆదేశించారు. క్లోరినేషన్ చేసిన పరిశుభ్రమైన నీటిని మాత్రమే కుళాయిల్లో సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంకుల లోపల పరిశుభ్రత లోపించిన,నాణ్యమైన త్రాగునీరు సరఫరాలో ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం మిషిన్ భగీరథ డీ ఈ రాము గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడుతూ ., చేతి పంపుల మరమ్మతు, గొట్టపు బావులకు అమర్చిన పంపుసెట్లు, పానెల్ బోర్డులు బాగు చేయడం, నీటిని సరఫరా చేసే పైపులైన్లకు, నల్లాలకు లీకేజీలు ఏర్పడితే మరమ్మతు చేయడం, నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించడంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజులపాటు శిక్షణ ఇచ్చి సుశిక్షితులుగా తయారు చేస్తున్నట్టు తెలిపారు. శిక్షణ పొందిన సహాయకులు గ్రామాల్లో సురక్షితమైన మంచినీరు ప్రజలకు అందించి మన్ననాలు పొందాలన్నారు ఈ కార్యక్రమంలో. ప్రత్యేక అధికారి కే ఆర్ లత, మిషిన్ భగీరథ డీ ఈ రాము, ఎంపీడీఓ రాజేందర్, ఎంపీవో బీరయ్య, మిషన్ భగీరథ ఏ ఈ గంభీ రావు పేట్ ఇన్ ట్రా హరి ప్రియా, ముస్తాబాద్, గంభీ రావు పేట్ మండలాల కు చెందిన గ్రామాల మంచి నీటి సహాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి: కేసు నమోదు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 25/అక్షరంన్యూస్:** ఇంటి ముందు వర్షపు నీరు ఆగాయని వ్యక్తిపై దాడిచేసిన ఘటన బిక్క నూరు గ్రామంలో చోటుచేసుకుంది ఎల్లారె డ్డి పట్టణ ఎస్సై బొజ్జ మహేష్ తెలిపిన వివ రాల ప్రకారం మండల కేంద్రంలోని బిక్కనూ రు గ్రామానికి చెందిన మంగలి ఆగమయ్య మంగలి చిరంజీవులు ఇరుగుపొరుగు ఉం టున్నారు బుధవారం భారీ వర్షం పడడం తో మంగలి ఆగమయ్యఇంటిముందు నుం చి వరద నీరు వచ్చి మంగలి చిరంజీవులు ఇంటి ముందు నిలవడంతో మంగలి ఆగ మయ్యతో గొడవ పెట్టుకుని దుర్భాషలాడు తూ అతనిపై అతని కుటుంబ సభ్యులపై బొంబాయి పెంకులతో దాడికి పాల్పడ్డాడు ఈ ఘటనలో ఆయనతోపాటు ఆయన కు టుంబ సభ్యులకు గాయాలయ్యాయి ఈ విషయాన్ని ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యా దు చేయగా అతని ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసుకునిదర్యాప్తు చే స్తున్నట్లు తెలిపారు.

## గ్రామాల్లో పారిశుధ్యం పక్కాగా నిర్వహించాలి

**- ఈనెల 30న గ్రామపంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు**
**- డిఆర్డిఓ నాగ పద్మజ**



**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్):** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని మండలంలో పకడ్బందీగా నిర్వహించాలని డిఆర్డిఓ నాగపద్మజ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ నాగ పద్మజ మాట్లాడుతూ మండలంలో అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను రోజువారిగా గ్రామాల్లో చేపట్టి పారిశుధ్యం పై దృష్టి సారించాలన్నారు. గ్రామ వీధులు, రోడ్లు, మురుగునీటి కాలువలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని, ప్రతి గ్రామంలో సానిటేషన్ పక్కాగా నిర్వహించాలన్నారు. ఈనెల 30న గ్రామపంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అక్టోబర్ 2న మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో వీరేశం, ఎంపీవో నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, పిఆర్ ఏఈ వినయ్, ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సిరి సీడ్స్ ఆర్థిక సహాయం మంత్రి తుమ్మలకి 5 లక్షల చెక్కు అందజేత ...



**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 25 (అక్షరంన్యూస్):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి సిరి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిన మురళీకృష్ణ, వివేకానంద్ అరిమిల్లి, రాకేష్ రెడ్డి లు ఐదు లక్షల రూపాయల చెక్కును అందించారు. హైదరాబాదులోని సచివాలయంలో బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి చెక్కును అందించారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ వరద ముంపు బాధ్యత ప్రాంతాల వారికి సిరి సీడ్స్ తమ వంతు సహాయం అందజేయడం అభినందనీయం అన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థుల సైకిల్ ర్యాలీ




**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 25(అక్షరం న్యూస్):** పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కోలేటి భవాని శంకర్...
భద్రాద్రికొత్తగూడెం, పినపాక, సెప్టెంబర్25(అక్షరంన్యూస్):
బి ఆర్ ఎస్ పార్టీ అధికార జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ ఆధ్వర్యంలో పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్లో రోగుల సమస్యలు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులు పడుతున్న అవస్థలను తెలుసుకొని ఆవేదన వెలుబుచ్చారు. ప్రజా ఆరోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా పాలకులు సోయిలోకి వచ్చి ప్రజా ఆరోగ్యం పై దృష్టి సారించి ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కోలేటి భవాని శంకర్...



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, సెప్టెంబర్25(అక్షరంన్యూస్):** బి ఆర్ ఎస్ పార్టీ అధికార జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ ఆధ్వర్యంలో పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్లో రోగుల సమస్యలు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులు పడుతున్న అవస్థలను తెలుసుకొని ఆవేదన వెలుబుచ్చారు. ప్రజా ఆరోగ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా పాలకులు సోయిలోకి వచ్చి ప్రజా ఆరోగ్యం పై దృష్టి సారించి ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు పట్టివేత



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -25(అక్షరం న్యూస్ ):** ఎలాంటి అనుమతులు లేకుండా మానేరు వాగు నుండి బుధవారం ఉదయం ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను ను పట్టుకున్నట్లు ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ తెలిపారు.ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించి సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించమని తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, వారు ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని పేర్కొన్నారు.

# ఏఈఓల అధిక పని ఒత్తిడితో సతమతం...

**- మా సమస్యలు పరిష్కరించండి..**
**- ఏఈఓ ల సమస్యలను పరిశీలించి, పరిష్కారం చూపవలసిందిగా కోరుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వినతి పత్రం..**



**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 25 (అక్షరంన్యూస్):** క్షేత్ర స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు అధిక పని ఒత్తిడితో సతమతవుతున్నారు. అని ఏఈఓ ల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టి ఏఈఓ ల సమస్యలను పరిశీలించి, పరిష్కారం చూపవలసిందిగా కోరుతూ బుధవారం ఖమ్మంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి వినతిపత్రం అందజేశారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అనేక కార్యక్రమాలను ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి విజయవంతంగా నిర్వహించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యలను ఎదుర్కొంటూ ఎటువంటి సదుపాయాలు లేక తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. గత 7 సంవత్సరాలుగా వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికినీ మాకు ఏ ఒక్క సమస్య కూడా పరిష్కరించబడలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో సరాసరిగా 5 నుండి 6 రెవెన్యూ గ్రామాలకు మరియు 7000 - 8000 ఎకరాల సాగు భూమికి ఒక ఏఈఓ మాత్రమే ఉన్నారు, కొన్ని పోడు భూములు ఉన్న క్లస్టర్ లలో 10000-15000 ఎకరాల సాగు భూమికి ఒక ఏఈఓ మాత్రమే ఉన్నారు. రైతు బంధు, రైతు భీమా, సీఎం కిసాన్, పంట నష్టం సర్వేలు, పంట కోత ప్రయోగాలు, వంటి 49 రకాల మాయొక్క రెగ్యులర్ విధులే కాకుండా తెలంగాణ ప్రభుత్వం వివిధ ఇతర శాఖలలో చేపడుతున్న కార్య క్రమాలను పర్యవేక్షించడంలో సమయానుసారంగా ప్రత్యేక అధికారులుగా కూడా మాయొక్క సేవలను అందిస్తూ తలకు మించిన భారాన్ని మేము మోస్తున్నాము. ఇంత పని ఒత్తిడిని తట్టుకోలేక చాలా మంది ఏఈఓ లు మానసికంగా ఇబ్బందులకు గురై అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు.కావున ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు మా సమస్యలను పరిశీలించి ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒకరి చొప్పున గ్రామ వ్యవసాయ సహాయకులు %Village Agriculture Assistant% లను నియమించి క్షేత్రస్థాయిలో మేము మరింత సమర్థవంతంగా పనిచేసే వాతారణం కలిపించవలసిందిగా కోరారు. వ్యవసాయ శాఖ చేపట్టబోతున్న డిజిటల్ పంట సర్వేలో క్షేత్ర స్థాయిలో ఫీల్డ్ టూ ఫీల్డ్ తిరుగుతూ పంట సర్వే చెయ్యడం ఏఈఓ లకు రిస్కుతో కూడుకుని ఉన్నది . ముఖ్యంగా మన శాఖలో మహిళా అధికారులు ఏఈఓ లుగా చక్కటి విస్తరణ సేవలను అందిస్తున్నప్పటికినీ ఒంటరిగా ఫీల్డ్ టూ ఫీల్డ్ తిరుగుతూ లిడిజిటల్ క్రాప్ సర్వే చేయడం సవాలుతో కూడుకున్న విషయం, కావున క్షేత్ర స్థాయిలో %వాూా (ఎఱశ్రీశ్రీఖస్త్రవ ూాస్త్రతీఱఎబశ్రీబతీవ ూాంంఱర్ఖఙత్%) లను నియమించిన తరువాత మాత్రమే డిజిటల్ పంట సర్వే చేపట్టవలసిందిగా కోరుతున్నారు. మన పొరుగు రాష్ట్రము ఐన ఆంధ్ర ప్రదేశ్ లో వ్యవసాయ శాఖలో ప్రతీ 1,000 ఎకరాలకు ఒక విఏఏ లను నియమించారు. అనే విషయాన్ని ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకెళ్లే గ్రామస్థాయిలో గ్రామ వ్యవసాయ సేవకులను నియమించడంతో పాటుగా క్షేత్ర స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారుల ఇతర సమస్యలపై ఏఈఓ సంఘాలతో చర్చలు జరిపి మా సమస్యలను పరిష్కరించవలసిందిగా విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఫోరం సభ్యులు నాగుల్ మీరా,శ్రీకాంత్,కుమార్ రాజా, మహేష్, దివ్య, ఇందు భవాని,రాము, వెంకటేశ్వర్లు,
ఆదర్శ్, రఘు, మౌనిక, ఆయేషా, ఏఈఓలు అందరూ పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి...





**- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...**




**మహబూబాబాద్/గార్ల /సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సత్వర మెరుగైన వైద్య సేవలు అందించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని మెడికల్ వార్డు, డయాలసిస్ సెంటర్, గైనిక్ వరల్డ్, క్యాన్సర్ బ్లాక్, డిఈఐసి, డిస్టిక్ ఎర్లీఇంటర్ వెన్షన్ సెంటర్, శిశు సంజీవని ప్రత్యేక నవజాతి, శిశు చికిత్స వార్డ్, ఐసీయూ లలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడుతూ అందుతున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి కి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వర మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రతి వార్డులో మందులు, కావలసిన వైద్య పరికరాలు, అన్ని అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. వర్షాకాలం సీజన్లో, సీజనల్ వ్యాధులు ఎక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున జిల్లా ఆసుపత్రికి ప్రజలు అధికంగా రావచ్చని, అందుకు డాక్టర్లు, వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. వైద్య పరీక్షలు వెంటనే నిర్వహించి, మందుల పంపిణీ చేయాలని, ఆసుపత్రికి వచ్చే వారికి మర్యాదపూర్వకంగా వైద్య సేవలు అందించాలన్నారు. మెడికల్ ల్యాబ్, ఫార్మసీ, ఇన్, అవుట్, పేషెంట్ రిజిస్టర్ను తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్నా తండాకు చేయుత అందించిన యస్.బి.ఐ.టి





**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 25 (అక్షరంన్యూస్):** ఇటీవల ఖమ్మం నందు వచ్చిన వరదలలో జన జీవనం స్థంబించిన నేపద్యంలో డోర్నకల్ మండలం కన్నా తండాను సందర్శించి వారికి అండగా నిలిచినట్లు యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రభావిత ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి సంబందిత కుటుంబాలతో ముచ్చటించినట్లు, వారికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. యస్.బి.ఐ.టి. విద్యార్థులు మరియు ప్రముఖ ఎన్నారై సేవా సంస్థ ఆష్టా వారి సహకారంతో 00 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తిలిపారు. వరద విపత్తు సమయం నుండి తమ విద్యార్థుల సహకారంతో అన్నదానం, పుస్తక పంపిణీ మరియు ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు వారు గుర్తు చేసారు. తమ విద్యార్థులు, ఆష్టా సంస్థతో పాటు కన్నా తండా మాజీ సర్పంచ్ రామూర్తి, వెంకన్న, బాబూరావు తో పాటు స్థానికులు సహకరించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన విద్యార్థులకు, స్థానికులకు మరియు ఆఫ్టా సంస్థ ప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా"యన్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి..

**ఆదర్శ వివాహం చేసుకున్న ఎన్ వి రాకేష్ పూలసోని**



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 25( అక్షరంన్యూస్):** ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్, పూలసోనీలు సెప్టెంబర్ 24న జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో మంగళవారం కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో కులాంతర ప్రేమ ఆదర్శ వివాహం చేసుకున్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య వివాహానికి అధ్యక్ష వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు వివాహం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ప్రధాన వ్యక్తిగా హాజరై మాట్లాడుతూ, ఆర్థిక రాజకీయ,సామాజిక, సాంస్కృతిక సమానత్వం కోసం ఇరువురు పనిచేయాలని, మూఢనమ్మకాలతో నలిగిపోతున్న ప్రజలను చైతన్యం చేయాలని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని ఆయన అన్నారు. కులమత భేదాలతోటి మనుషులను విడదీయడం సమాజానికి చేటని ఆయన అన్నారు.

ప్రతి ఒక్కరూ సమాజంలో ఉన్న వెనుకబాటు తనానికి మూఢనమ్మకాలకు ఇతర తప్పుడు భావజాలాలకు వ్యతిరేకంగా పనిచేసినప్పుడే సమాజం ముందుకు పోతుందని ఆయన అన్నారు. దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతుందని యువత, పాలకులు దీనికి పరిష్కారం చూపటం లేదని యువత మాదకద్రవ్యాల వైపు మొక్కుతున్నారని, విలువైన జీవితాలను కోల్పోతున్నారని, యువతను మంచి మార్గంలో నడపడం కోసం ఆదర్శాలను, భావాలను అభివృద్ధి చేయాలనే ఆయన పిలుపునిచ్చారు.ఈ వివాహ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ఖమ్మం డివిజన్ పార్టీ కార్యదర్శి టి ఝాన్సీ, కామేపల్లి మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు మేకల మల్లిబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్ర అరుణ, ఖమ్మం జిల్లా పార్టీ నాయకులు సీవైపుల్లయ్య, పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి అజయ్ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ అఖిలపక్ష నాయకులు దుగ్గి కృష్ణ పుచ్చకాయల వెంకటేశ్వర్లు ఏపూరి లతా దేవి కోలా లక్ష్మీనారాయణ ప్రకాష్ శ్రీను రామారావు చిప్పలపల్లి శ్రీనివాస్ ప్రతాపనేని శోభ, తదితర పెద్దలు సందేశాలు ఇచ్చారు.

# జడ్.పి.హెచ్.ఎస్ ఏన్కూర్ విద్యార్థులకు టెటనస్ డిప్తీరియా (టిడి)వ్యాక్సిన్

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 25 (అక్షరంన్యూస్):**



ఏన్కూర్ జడ్పిహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు టీడీ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది అని ప్రధానోపాధ్యాయులు కే. సైదయ్య తెలిపారు. దద్దుర్లు, ఫీవర్, హై బీపీ, మజిల్స్ పెయిన్, కోరింత దగ్గు మొదలగు వ్యాధులు రాకుండా ముందు ముందు జాగ్రత్తగా టి డి వ్యాక్సిన్ 10వ తరగతి విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు వేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడిఎమ్ఓ సాయి లాస్య, ఏఎన్ఎం అరుణ, ఆశా వర్కర్ అనురాధ, ఉపాధ్యాయులు రాఘవరావు, శంకర్రావు, భీమ్ సింగ్, విజయలక్ష్మి, రాధా ,రాంబాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ అధ్యక్షులుగా సైదులు

**- సత్వర ఇండ్ల స్థలాల సాధనకు కృషి..**





**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 25 (అక్షరంన్యూస్):** స్థంభాద్రి జర్నలిస్టు మ్యూచువలీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఖమ్మంకు అధ్యక్షులుగా కనకం సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సొసైటీ ఆవిర్భావం నుంచి అధ్యక్షులుగా కొనసాగిన ఏనుగు వెంకటేశ్వరరావు రాజీనామాతో ఈ ఎన్నిక అనివార్యమైంది. బుధవారం స్థానిక మంచికంటి భవనంలో టియుడబ్ల్యూజె (ఐజేయు), టియుడబ్ల్యూజె (టిజెఎఫ్), టియుడబ్ల్యూజెఎఫ్ జర్నలిస్టు సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. ఇండ్ల స్థలాల సాధనకు సంబంధించి తీసుకోవాల్సిన కార్యాచరణపై చర్చించారు. అనంతరం జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ డైరెక్టర్లు సమావేశమై నూతన అధ్యక్షున్ని ఎన్నుకోవడంతో పాటు పలు తీర్మానాలు చేయడం జరిగింది. తొలుత సంఘం ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశమై ఏనుగు వెంకటేశ్వరరావు రాజీనామాను సభ్యుల చర్చల అనంతరం ఆమోదించడం జరిగింది. నూతన అధ్యక్షులుగా కనకం సైదులు పేరును ఏనుగు వెంకటేశ్వరరావు ప్రతిపాదించగా వై. సాంబశివరావు బలపరిచారు. పోటీ లేకపోవడంతో అధ్యక్షునిగా కనకం సైదులు ఎన్నికైనట్లు ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాసరావు ప్రకటించారు. అనంతరం కనకం సైదులు అధ్యక్షతన సొసైటీ డైరెక్టర్ల సమావేశం జరిగింది. ఈసమావేశంలో తొలి తీర్మానాన్ని మైసా పాపారావు ప్రవేశపెట్టారు. సంఘ సభ్యత్వాన్ని పెంపుదల చేయాలని వీలైనంత త్వరలో అర్హత కలిగిన సభ్యులందరికి సభ్యత్వం ఇవ్వడంతో పాటు అన్ని సంఘాలను కలుపుకుని ఇండ్ల స్థలాల సాధనను మరింత వేగవంతం చేయాలని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా అమోదించారు. అధ్యక్షులు కనకం సైదులు సొసైటీకి ఇప్పటి వరకు ఉపాధ్యక్షులుగా, కార్యదర్శిగా, కోశాధికారిగా పనిచేసిన వారు రాజీనామా చేసి తిరిగి నూతనంగా ఎన్నిక జరపాలని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. జర్నలిస్టు యూనియన్ల సహకారం కూడా తీసుకోవాలని మూడు సంఘాల నుంచి ఒక్కొక్కరి చొప్పున సలహా మండలిగా ఏర్పాటు చేసుకోవాలని సమావేశం నిర్ణయించింది.

ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులతో నిరంతరం సంబంధాలు నిర్వహిస్తూ ఏలైనంత త్వరగా స్థలాలను రాబట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు బత్తుల వాసు, అలస్యం అప్పారావు పాల్గొన్నారు. వాసు వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

## కంచనపల్లి పీఏసీఎస్ ఇంచార్జీ చైర్మన్‌గా నియమించాలి

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 25:** కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇంచార్జీ చైర్మన్ గా నియమించాలని కోరుతూ సొసైటీ వైస్ చైర్మన్ మూడు ధర్మ బుధవారం డీసీవో రాజేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముడు ధర్మ మాట్లాడుతూ తనపై వైస్ చైర్మన్ గా అనర్హత వేటు వేయడం సరికాదని హైకోర్టును ఆశ్రయించగా, వైస్ చైర్మన్ గా యాథావిధిగా కొనసాగేటట్లు హైకోర్టు స్టే మంజూరు చేసిందని అన్నారు. సొసైటీ నిధులను దుర్వినియోగం చేశాడని పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవిందర్ను డీసీవో సస్పెండ్ చేసినందున, సొసైటీ ఇంచార్జీ చైర్మన్ గా తనను నియమించాలని వైస్ చైర్మన్ మూడు ధర్మ డీసీవో రాజేందర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.